# విజేత

-ముందూరు కృష్ణకుమార్

**సుబ్బారాయుడంటే నెల్లూరు టౌన్‌కే కాదు, ఆ జిల్లాకే పేరు మోసిన లాయరు. ఇది అందరికీ తెలిసిన సత్యం. మునసబు కోర్టు నుంచి, జిల్లా కోర్టు వరకూ సుబ్బారాయుడు కేసు టేకప్ చేశాడంటే జయం నూటికి నూరు పాళ్ళూ నిశ్చయం. ఈ గొప్పతనానికి కారణం ఆతని లీగల్ నాలెడ్జ్ అనో, లేక ఆతని వాక్చాతుర్యం అనో ఎవరైనా అనుకుంటే వాళ్ళ లెక్క తప్పినట్టే.**


మరి అతగాడి దిగ్విజయాలకు కారణం ఏమిటి? ఇది చాలా మందికి తెలియదు. అతని 'మోడస్ ఆపరేండి' నాకు బాగా తెలుసు. నాకు బాగా తెలియడానికి కారణం సుబ్బారాయుడు నా క్లోజ్ ఫ్రెండ్ కావడమే. అతనితో పరిచయం ఇప్పటిది కాదు. అతగాణ్ణి నేను పాతికేళ్ళకు పైగా ఎరుగుదును. అసలు మేమిద్దరమూ నెల్లూరు వి.ఆర్. కాలేజీలో కలిసే చదివాము. అయితే, అప్పుడు అంత పెద్ద పరిచయం లేదు. మద్రాసు వెళ్ళి లా కాలేజీలో చేరిన తర్వాతనే మేము చాలా మంచి స్నేహితులమయ్యాం. మేం క్లాస్‌మేట్స్ మాత్రమే కాదు. రూమ్ మేట్స్ కూడా. లా కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే సుబ్బారాయుడు పెద్ద కాకారాయుడయ్యాడు. కొత్త సంవత్సరం ఆరంభానికి ఒక రోజు ముందు, అంటే డిసెంబర్ నెలాఖరు రోజున, మేమంతా మద్రాసు రోడ్లపై చెడతిరిగి, టీ దుకాణాల్లో టీలు తాగుతూ, శాంథోమ్ చర్చి, వేపేరి చర్చి అవీ విజిట్ చేసి, అక్కడికి వచ్చే సీతాకోక చిలుకల అందాల్ని ఆస్వాదించి, అర్ధరాత్రికి హాస్టల్ చేరి ఒకరికొకరు 'హేపీ న్యూ యియర్' చెప్పకుని, ఆ తర్వాత మా గదుల్లోకి వెళ్ళి మంచాలు ఎక్కేవాళ్ళం. కాని, సుబ్బారాయుడు మట్టుకు మాతో చేరేవాడు కాదు. అతను డిసెంబర్ 31 సాయంత్రమే పూల షాపుల్లో అడ్వాన్స్ ఇచ్చి, మంచి పూల చెండ్లు కట్టించేవాడు. జనవరి ఒకటవ తేదీ ఉదయం మేమంతా నిద్ర లేచీ లేవక మునుపే తను లేచి, స్నానం కానిచ్చి, టిప్ టాప్‌గా డ్రెస్ చేసుకుని, వార్డెన్‌కూ, ముఖ్యమైన ప్రొఫెసర్లకు ఇచ్చేవాడు. ఈ విధంగా చేసి, కాలేజీలో సుబ్బారాయుడు 'కాకే' సుబ్బారాయుడని ప్రసిద్ధి చెందాడు. లాకాలేజీలో చదువు ముగించగానే, మేమిద్దరమూ నెల్లూరులో ఒక ఫేమస్ లాయర్ దగ్గర జూనియర్లుగా చేరాము. అప్పుడూ అంతే! నేను సీనియర్ ఆఫీసుకు కరెక్ట్‌గా ఉదయం పది గంటలకు వెళ్ళి, సాయంత్రం ఆరు గంటల వరకూ పని చేసేవాణ్ణి. అయితే, సుబ్బారాయుడు మాత్రం సూర్యోదయానికి ముందే సీనియర్ ఇంట్లో ప్రత్యక్షమయ్యేవాడు. సీనియర్ గారి ఇంటికి కూరలు తేవడం నుంచి, అన్ని పనులూ చేసేవాడు. మా సీనియర్ గారికి సుబ్బారాయుడంటే ప్రత్యేకమైన అభిమానం వుండేది. ఒక శుభముహూర్తాన, మా సీనియర్ గారి ఆశీస్సులతో మేము ప్రాక్టీస్ ఆరంభించి మా ఇండిపెండెంట్ ఆఫీసులు తెరిచాం. నేనూ, సుబ్బారాయుడూ ఒకే సమయంలో ప్రాక్టీస్ మొదలెట్టినా కూడా, వృత్తిలో నేను సుబ్బారాయుడి లెవెల్‌కు రాలేకపోయాను. నేను ఇంకా అద్దె ఇల్లూ, స్కూటర్ లెవెల్‌లో వున్నప్పుడే, సుబ్బారాయుడు సొంత ఇల్లూ, మరుతీ కారు లెవెల్‌కు వెళ్ళిపోయాడు. అతగాడికి హైదరాబాద్‌లో మంచి కనెక్షన్లు వుండేవి. నెల్లూరికి ఏ మున్సిఫ్‌కాని, మేజిస్ట్రేట్ కాని, జడ్జి గాని- ఎవరు వస్తున్నా, ఆ ట్రాన్స్‌ఫర్ న్యూస్ అతనికే ముందు తెలిసేది. అంతే! ఆ తర్వాత రెండు, మూడు రోజులు సుబ్బారాయుడు నెల్లూరులో కన్పించేవాడు కాదు. ఆ మున్సిఫ్ లేదా జడ్జి ఏ వూరి నుంచి వస్తున్నారో, ఆ వూరికే అతడు వెళ్ళేవాడు. వాళ్ళని అక్కడే కలసి, మాట్లాడి నెల్లూరు గురించి వాళ్ళకు చెబుతాడు. నెల్లూరులో వాళ్ళకు కావల్సిన అవసరాలు తెల్సుకొని వాళ్ళకంటే ముందే వచ్చి ఆ ఏర్పాట్లు పూర్తి చేసేవాడు. అందువల్ల ఆ జ్యుడిషియల్ ఆఫీసర్లు నెల్లూరు రాగానే సుబ్బారాయుడికి సన్నిహితులవుతారు. సుబ్బారాయుడు రోటరీ క్లబ్ మెంబర్ కూడా. అంతే కాదు! అతని భార్య లయొనెస్ క్లబ్ మెంబర్. అందువల్ల జ్యుడీషియల్ ఆఫీసర్లు, మేజిస్ట్రేటు గానీ, సబ్-జడ్జి గాని, డిస్ట్రిక్ట్ జడ్జి గాని... ఎవరైనా సరే! నెల్లూరు వచ్చిన ఒక్క నెల రోజుల లోపే, వాళ్ళని రోటరీ క్లబ్ తరపునో, లయొనెస్ క్లబ్ తరపునో ఆహ్వానించి, ఉచిత రీతిన సత్కరించి వారి అభిమానానికి పాత్రుడౌతుంటాడు. మేమంతా, బార్ అసోసియేషన్ తరపున, ఏదో ఒక మీటింగ్ పెట్టి అంతటితో వూరుకునేవాళ్ళం. అందువల్ల మున్సిఫ్‌లు, జడ్జిలు సుబ్బారాయుడంటే ఇష్టపడతారు. అంతే కాదు! దీపావళి, న్యూ ఇయర్, సంక్రాంతి లాంటి విశేషమైన రోజుల్లో సుబ్బారాయుడు సతీసమేతంగా తన కారులో వెళ్ళి అందరు ఆఫీసర్లనీ కలసి, తన శుభాకాంక్షల్ని చిరు కానుకల సాయంతో తెలుపుతాడు. ఇటువంటి పనులన్నీ చేయడం వల్ల అతడి పలుకుబడి జ్యుడిషియల్ ఆఫీసర్ల దగ్గర అమాంతం పెరిగిపోతుంది. పైగా అతని భార్య కలుపుగోలుగా వాళ్ళ భార్యలతో మాట్లాడుతుంది. అంతకంటే కావలసిందేముంది? సుబ్బారాయుడు కోర్టు హాల్లోకి దూరకమునుపే, అతగాడి కేసు సగం జయించి రెడీగా వుంటుంది. ఈ పద్ధతులన్నీ అవలంబించడం వల్ల అతనికి సాటి మరెవ్వరూ లేరని అందరూ చెప్పకోవడం, నెల్లూరు జిల్లా కోర్టులలో అతగాడి విజయ యాత్ర నిర్విఘ్నంగా సాగడం జరిగాయి. ఇటువంటి సమయంలో సుబ్బారాయుడికి ఒక విషమ పరీక్ష వచ్చింది.

*** *** ***

కాలం అనేది ఎప్పుడూ ఒకే తీరుగా వుండదు కదా! శ్రీరామ చంద్రుడంతటి వాడికి వనవాసం తప్పలేదు. సీతమ్మ తల్లికి అగ్ని పరీక్షా

తప్పలేదు. ఇక సాధారణ మనుష్యులేపాటి? సుబ్బారాయుడి సంగతీ అలాగే అయ్యింది.

మూడేళ్ళుగా నెల్లూరులో డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పని చేస్తోన్న నారాయణరావు గారు హైకోర్టు జడ్జిగా పదోన్నతిపై వెళ్ళారు. ఇది అందరికీ సంతోషాన్ని కలిగించినా సుబ్బారాయుడికి అంత సంతోషాన్ని కలిగించినట్టు లేదు. సెషన్స్ జడ్జిగా ఎవరొస్తారో అన్న ఉత్కంఠ మా లాయర్లలో ఏర్పడింది. ఆ సమయంలోనే ఆ న్యూస్ వచ్చింది.




గుంటూరు డిస్ట్రిక్ట్ జడ్జిగా పని చేస్తున్న డేవిడ్ గారు నెల్లూరు వస్తున్నారన్నదే ఆ న్యూస్. డేవిడ్ నిప్పు లాంటి మనిషి. ఆయన్ను గురించి మేము అంతకు ముందే విని వున్నాం. ఆయన చాలా ముక్కుసూటి మనిషి. ఎప్పుడూ కొంచెం సీరియస్‌గా వుంటారు. అసలు ఎవర్నీ దగ్గరకు రానివ్వరట! ఎప్పటిలానే సుబ్బారాయుడు తన పథకాన్ని అమలు పర్చడానికి గుంటూరు బయల్దేరి వెళ్ళాడు. కాని అతని ప్రయత్నాలు ఫలించలేదు. సుబ్బారాయుడికి కనీసం డేవిడ్ గారు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఇలా జరగటం ఇదే మొదటి సారి. సుబ్బారాయుడు గుంటూర్లో రెండు రోజులుండి, తన స్నేహితులను కలిసి, డేవిడ్ గారి గురించి అన్ని వివరాలు సేకరించాడు. నెల్లూరు తిరిగి వచ్చి ఆ వివరాలన్నింటినీ నాతో చెప్పాడు. డేవిడ్



గారు చాలా కచ్చితమైన మనిషన్నది ముందే తెలిసిన విషయం. సుబ్బారాయుడు సేకరించిన మిగతా వివరాలివీ.

డేవిడ్ గారు మద్రాసులోనే లా చేశారట! ఆయనది 'లవ్ మ్యారేజ్' అట! ఆయన భార్య పేరు పద్మిని. ఆమె హిందువు. కాలేజీలో చదివే రోజుల్లో ప్రేమ వ్యవహారాల్లో పడి, పెండ్లి అయిపోయినా ఆ తర్వాత వాళ్ళ వైవాహిక జీవితం అంత సాఫీగా జరగలేదుట! కారణం డేవిడ్ గారు స్టాంచ్ క్రిస్టియన్. పెళ్ళయిన కొత్తలో ఆయన సతీమణి ఆయన్ని అనుసరించినా ఆ తర్వాత ఆమె కూడా స్టాంచ్ హిందూగా తయారయ్యారట! వారికి ఒకే కూతురు, ఆమెకు పెళ్ళయింది. ఆ అమ్మాయి వివాహం తరువాత డేవిడ్ దంపతుల మధ్య దూరం ఇంకా ఎక్కువైనట్టు తెలిసింది. అవీ సుబ్బారాయుడు సేకరించిన వివరాలు. నెల్లూరులో డేవిడ్ గారికి ఇల్లు వెతకాల్సిన పని లేదు. డిస్ట్రిక్ట్ జడ్జి కనుక ఆయన తిన్నగా జడ్జి బంగళాలో దిగుతారు. డేవిడ్ గారి ఏకైక కూతురు పెళ్ళయి అమెరికా వెళ్ళినందువల్ల, ఆయనకి వేరే సంతానం లేకపోవడం వల్లా, హైస్కూళ్ళు, కాలేజీలతో పని లేదు. సుబ్బారాయుడికి ఏమీ తోచడం లేదు. డేవిడ్ గారు నెల్లూరు వచ్చిన తరువాత 'బార్ అసోసియేషన్' ఇచ్చిన ఆహ్వానాన్ని మటుకు అందుకున్నారు. వేరే క్లబ్బుల ఆహ్వానాల్ని ఏవో సాకులు చెప్పి త్రోసివేశారు. సుబ్బారాయుడి పాతికేళ్ళ సర్వీ

## రాణీ ముఖర్జీ బరువులు

రాణీ ముఖర్జీ మొత్తానికి బాలీవుడ్ నిర్మాతల్నీ, దర్శకుల్నీ బుట్టలో వేసి ఛాన్సులు బాగానే సంపాదించింది. కూడ తిన్నకుని, వాడుకున్నపుడు కనబడని అదనపు బరువుల్ని సినిమా మొదలుపెట్టాక అర్జంటుగా తగ్గించు కోమని వీళ్లు షరతులు పెట్టేసరికి, పాపం రాణీ రాత్రనక, పగలనక జిమ్‌లో కసరత్తులు చేసి ఒంటికి చెమట పట్టించుకుంటోంది.

సులో ఎప్పుడూ ఇలా జరగలేదు. డేవిడ్ గారు తన చుట్టూ గీసుకున్న పరిధి దగ్గరికి కూడా సుబ్బారాయుడు వెళ్ళలేక పోతున్నాడు. అతని పథకాలన్నీ ఆయన దగ్గర చెల్లుబడి కావడం లేదు. సుబ్బారాయుడికి పిచ్చి పట్టినట్టయింది. ఈ మూడు నెలల్లో ఒకటి, రెండుసార్లు కోర్టు హాల్లో హాజరయినప్పుడు తప్ప, అతడికి డేవిడ్ గార్ని కలిసే సందర్భమూ దొరకలేదు. దీపావళి సమయంలో జడ్జి బంగళాకు వెళ్ళి శుభాకాంక్షలు తెలుపుదామంటే, డేవిడ్ గారు క్రిస్టియన్. పోనీ, క్రిస్‌మస్, న్యూ యియర్ వంటి సందర్భాల్లో చూద్దామంటే, పద్మిని గారు హిందూ. సుబ్బారాయుడు బాగా నిద్రపోయి మూడు నెలలవుతోంది. డేవిడ్ గారి ప్రత్యేక అభిమానం సంపాదించడం ఎలా అన్నదే అతగాడి ప్రశ్న. సుబ్బారాయుడు మునుపటి లాగా చలాకీగా వుండటం లేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుంటాడు.

ఒకరోజు సుబ్బారాయుడు నా ఆఫీసులో కూర్చుని ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. అతని మనసులోని బాధ ఏమిటో నాకు బాగా తెలుసు. సడన్‌గా లేచి నన్ను చూస్తూ "ఐడియా..ఐడియా.." అన్నాడు దాదాపు అరచినంతగా..

"ఏమిటది?" అడిగాన్నేను.

నేను అడిగినదానికి అతను జవాబు చెప్పలేదు.

"తర్వాత చెబుతా" అనేసి వేగంగా నా ఆఫీసు నుంచి బయటపడి కారెక్కాడు. ఆ తర్వాత ఒక్క వారం, పది రోజులు అతణ్ణి నేను చూడలేదు. నేనూ నా కేసుల్లో బిజీ అయిపోయాను. మా అన్నయ్య గారి కూతురు పెళ్ళి వల్ల నేను పది రోజులు విజయవాడ వెళ్ళాను. ఆ తర్వాత నా కేసుల విషయం వల్ల, ఒంగోలు, హైదరాబాద్ వెళ్ళవలసి వచ్చింది. నెల్లూరు కోర్టు ప్రాంగణంలో దూరి దాదాపు రెండు నెలలయింది. నా పనులు ముగించి, మళ్ళీ నెల్లూరు వచ్చి కోర్టు అటెండ్ చేయడం ఆరంభించినప్పుడు ఆశ్చర్యాకరమైన విషయాలు చాలా తెలిశాయి.

అన్నిటిలో ముఖ్యమైన విషయం ఏమిటంటే, సుబ్బారాయుడు డేవిడ్ గారి పరిధి దాటి లోపలికి దూరాడు. కోర్టు ఆవరణలో బయటా కూడా డిస్ట్రిక్ట్ జడ్జి డేవిడ్ గారు, లాయరు సుబ్బారాయుడు సన్నిహితులయ్యారు. అదే విధంగా, పద్మిని గారు కూడా సుబ్బారాయుడి భార్యకు సన్నిహితులయ్యారు. డేవిడ్ గారు మునుపటిలా ఎప్పుడూ సీరియస్‌గా వుండటం లేదు. అప్పుడప్పుడూ సుబ్బారాయుడి ఇంటికి కూడా వస్తుంటారని వినికిడి. ఈ విషయాలన్నీ తెలియగానే నేను ఆశ్చర్యపోయాను. సుబ్బారాయుడిని కలిసి అడగాలనుకున్నాను. కాని, సుబ్బారాయుడు అసలు దొరకడం లేదు. మునుపటి కన్నా ఎక్కువ బిజీగా వున్నాడు. సుబ్బారాయుడి మొహం సంతోషంతో వెలిగిపోతుండటాన్ని నేను గమనించాను. ఏదో విజయ గర్వం కూడా తొణికిసలాడుతోంది. ఎలాగో కష్టపడి ఒకరోజు ఆయన మాంచి మూడ్‌లో వున్నప్పుడు పట్టేశాను. నీ ఈ గెలుపునకు కారణమేమిటి? అని ప్రశ్నించాను.

"నీకు జ్ఞాపకం వుందా? రెండు నెలల క్రితం, నీ ఆఫీసులో కూర్చున్నప్పుడు ఒక ఐడియా వచ్చిందన్నాను".

"ఔను!" అని తలాడించాను నేను.

"ఆ రోజే నాకు ఆ ఐడియా తట్టింది. వెంటనే మద్రాసు వెళ్ళాను. అసలు డేవిడ్, పద్మిని మనకు సీనియర్లు. లా కాలేజీ ఆఫీసులో, హాస్టల్ ఆఫీసులో అన్ని చోట్లా విచారించి వాళ్ళ ప్రేమ గాథల ఆచూకీ తీశాను. వాళ్ళ మేరేజ్ శాంథోమ్ చర్చిలో జరిగిందని తెల్సుకున్నాను. ఆ తర్వాత శాంథోమ్ చర్చికెళ్ళి, పాతిక సంవత్సరాల మునుపు రిజిష్టర్లు సంపాదించి, వాళ్ళ వివాహం ఎప్పుడు జరిగిందో చూశాను. నా అదృష్టం కొద్దీ వాళ్ళ 'మేరేజ్‌డే' పోయిన నెల రెండో తారీఖున. ఆ వేళ ఉదయం నేనూ, మా శ్రీమతీ బయలుదేరి వాళ్ళ బంగళాకు వెళ్ళాము. డేవిడ్ గారు మా విజిట్‌ని అంతగా లైక్ చేయలేదని మాకు తెలుసు. మా విజిట్ పట్ల ఆయన అయి

ష్టత ఆయన మొహంలో కనబడుతూనే వుంది. కాని, నేను దాన్ని ఖాతరు చేయలేదు. ఎందుకంటే ఇది నా ఆఖరి ఆయుధం. ఇది వదిలేస్తే ఇక నాకు ఛాన్సు లేదు. రాదు. మమ్మల్ని 'రండి!' అని కూడా ఆహ్వానించలేదు సరికదా! ఎందుకు వచ్చారు? అని అడుగుతున్నట్టు చూశారు. వాళ్ళ మేరేజ్‌డే అన్నది వాళ్ళకే గుర్తున్నట్టు లేదు. అదీగాక, వాళ్ళ వైవాహిక జీవితం అంత సాఫీగా లేనందువల్ల వాళ్ళు మేరేజ్‌డేకు ప్రాధాన్యం ఇవ్వలేదు కాబోలు అని అనుకున్నాను.

"మీరు మా ఇంటికి ఇవాళ సాయంత్రం ఒక ఫంక్షన్‌కి రావాలి. సతీసమేతంగా రావాలి" అని నేనూ, మా శ్రీమతీ ఆహ్వానించాము.

"ఏం ఫంక్షన్?" అని అడిగారు డేవిడ్ గారు. ఇంతలో పద్మిని గారి అమ్మగారు కూడా హాల్లోకి వచ్చారు.


"మీ మేరేజ్‌డే ఫంక్షన్" అని అన్నాన్నేను.

అంతే వాళ్ళిద్దరికీ షాక్ కొట్టినట్టయింది. వాళ్ళ మేరేజ్‌డే నాకెట్లా తెలుసునన్నట్టు చూశారు. వాళ్ళిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుని, ఆ తరువాత మా వైపు చూశారు.

"అవును సార్! నేనూ మద్రాస్ లా కాలేజీ స్టుడెంటునే. మీరు లా కోర్సు ముగించి వెళ్ళిన తర్వాత కూడా మేమంతా మీ ప్రేమగాథ గొప్పగా చెప్పుకునేవాళ్ళం. మీ మేరేజ్‌డే కూడా మా కందరికీ బాగా తెలుసు. పాతికేళ్ళకు మునుపే జాతి, మత బేధాల్ని అధిగమించి మీరు చేసుకున్న వివాహాన్ని మేము గొప్పగా చెప్పుకునేవాళ్ళం. యువ ప్రేమికులకు మీ వివాహం ఒక స్ఫూర్తిగానూ, ప్రేమకు ఒక ఉత్తమ నిర్వచనంగానూ మేము చూపించి గర్వపడే వాళ్ళం. ఇప్పుడు మీరు మా వూరుకు వచ్చినందువల్ల మీ మేరేజ్‌డేని ఒక గ్రాండ్ ఫంక్షన్ లాగా చేయాలని ఆశపడుతున్నాము" అని చెప్పాను. అలా చెప్పగానే పద్మిని గారి మొహం ఎలా వెలిగిపోయిందనుకున్నావు! ఎంతైనా ఆమె కూడా ఒక స్త్రీయే కదా! వసంత కాలం రాగానే ఎండిపోయిన మోడుకు చిగురుటాకులు మొలిచినట్టు, చుక్కాని లేని నావలా సాగుతున్న వారి వైవాహిక జీవితంలో నా ఆహ్వానం ఒక వసంతాన్ని వెదజల్లింది. ప్రేమతో వునాదులు కట్టిన వైవాహిక జీవితాన్ని ఎందుకు నిర్లిప్తంగా గడపాలి? అనర్థకరమైన జాతి, మత బేధాల్ని ఎందుకు పెంచుకోవాలి? మా విజిట్ తరువాత వాళ్ళిద్దరూ అర్థరహితమైన పట్టుదలలు వదిలి, తమ విస్తారమైన జీవితంలో ఒక మార్పు తెచ్చుకుని సంతోషంగా గడపాలని నిశ్చయించినట్టు నాకనిపించింది. ఇప్పుడు వాళ్ళిద్దరి మధ్యా అన్యోన్యం పెరిగింది. వాళ్ళకు మామీద అభిమానమూ ఎక్కువైంది. అప్పట్నించీ ఆ దంపతులకు నన్నూ, నా శ్రీమతినీ చూస్తే భలే ఇష్టం. పద్మిని గారు మమ్మల్ని ప్రత్యేక అభిమానంతో చూస్తారు. డేవిడ్ గారూ అంతే! ఒకే బ్రదర్..వస్తాను..వాళ్ళ కూతురూ, అల్లుడూ అమెరికా నుంచి వచ్చేవారమే వస్తున్నారు. కొన్ని ఏర్పాట్లు చేయాలి. డేవిడ్ గారు కొన్ని పనులు నాకు అప్పజెప్పారు" అంటూ సుబ్బారాయుడు కదిలాడు.

ముందూ, వెనుకా ఎవరి దగ్గరా ఓడిపోని సుబ్బారాయుడు చివరికి డేవిడ్ గార్ని, పద్మిని గార్ని కూడా జయించాడు. వాడు తీసుకున్న శ్రమకు ఫలితం కూడా లభించింది.

"సుబ్బారాయుడూ..యూ ఆర్ గ్రేట్" అనుకున్నాను.



**మంచిదొంగ**

సొగసైన తన అందాలన్నీ కన్పించేలా బట్టలు వేసుకుని తిరిగే సోనాలీ బింద్రే మీద ఉన్న పిచ్చి ఇష్టంతో ఓ దొంగగారు ఆమె తిరిగే టాటా సియరా కారుని దొంగిలించాడు. దానికోసం వెతికి ఇక ఆశలు వదిలేసుకున్న సోనాలీబింద్రే, పుట్టినరోజు నాడు సదరు దొంగ అదే కారుని ఆమె ఇంటి ముందు వదిలేసి పోయాడట.


## ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi- Badrinath-Kedarnath-Gangotri- Yamunotri- Delhi | Every Friday | 4,500/- |
| 2. | Delhi-Badrinath-Kedarnath Delhi | Every Mon/Fri | 2,700/- |
| 3. | Delhi-Allahabad- Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 3,200/- |

**Fare includes dormitory accommodation, Veg. food enroute, transport and guide services. We are running approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices at Bangalore Ph: 2262633, Vijayawada Ph: 572227, Madras Ph: 585253, Visakhapatnam Ph: 545565, Bombay Ph: 4326895 for advance reservations.** మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటళ్ళలోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో మాత్రమే లభించును.

**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Ministry of Tourism, Govt. of India)

ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

| | |
|---|---|
| 18/2 Arya Samaj Road,<br>Karol Bagh, New Delhi-5,<br>Phones: 5722210,5739508<br>Fax: 011-5751308 | Hotel Ayodhya Building,<br>Lakdi-ka-pul,<br>Hyderabad-500 004<br>Phones : 3307933 ; 3307658 |

SUVARNA